తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
28, మే, 2026

# న్యాల్‌కల్‌లో బీభత్సం సృష్టించిన వర్షం

- గంటన్నర వ్యవధిలో 7.4 సెం మీ వర్షం నమోదు
- భారీగా కోతకు గురైన పంట పొలాలు

**న్యాల్‌కల్, మే27, (జనంసాక్షి) :** దాదాపు గంటన్నర పాటు ఏకతాటిగా కురిసిన అతి భారీ వర్షం మండలంలో బీభత్సం సృష్టించింది. వర్షానికి తోడు భారీ శబ్దంతో కూడిన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో అతి భారీ వర్షం కురిసింది. దాదాపు గంటన్నర వ్యవధిలో 7.4 సెం మీ మేర వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతంలోని పంట పొలాలు అతి భారీగా కోతకు గురయ్యాయి. వాగులు, చిన్నపాటి కాలువల్లోకి అతి భారీగా వరద నీరు వచ్చి చేరింది. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో బుధవారం తెల్లవారు జాము నుండి గంటన్నర పాటుగా వర్షం కురిసింది. శివాజీ చౌక్ నుండి బిసి బాలికల వసతి గృహం, మాణిక్ నగర్ కాలనీకి వెళ్లే రోడ్డుపై అతి భారీగా వరద చేరడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పశు వైద్య కేంద్రం ఆవరణలోకి వరద నీరు వచ్చి చేరింది. భారీగా వేసిన ఈదురు గాలులతో పదుల సంఖ్యలో పలు భారీ వృక్షాలు నేలవాలాయి. గ్రామంలోని పదుల సంఖ్యలోని రైతుల పొలాల్లోకి అతి భారీగా వరద ఉధృతితో పంట పొలాలు భారీగా కోతకు గురయ్యాయి. రానున్న ఖరీఫ్ సీజన్‌కు సాగు చేసేందుకు సిద్ధంగా చేసుకున్న పంట పొలాల్లో వరద నీరు చేరడంతో చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. మండలంలోని అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు, ముంగి ప్రధాన కూడలి వద్ద లోతట్టు ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి చేర డంతో వాహనాల రాక పోకలకు తీవ్ర ఇబ్బం దిగా మారింది. గత నెల రోజులకు పైగా మండుతున్న ఎండ లకు ఉక్కపోత తోడవ డంతో జనం ఇంట్లో నుంచి వీధుల్లోకి వచ్చేందుకు తీవ్ర భయాందోళనకు గుర య్యారు. దాదాపు రెండు నెలల అనంతరం ఒక్కసారిగా భారీ వర్షం కురవడం, చల్లదనం ఏర్పడింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జొన్న పంటను కొనుగోలు చేసేందుకు న్యాల్ కల్, హద్నూర్ కొనుగోలు కేంద్రాలకు పదుల సంఖ్యలో తరలివచ్చిన రైతులు కురిసిన వర్షంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వందల క్వింటాల మేర జొన్న పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడంతో కురిసిన వర్షం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, కేంద్రాల నిర్వహకులు ఒకింత ఇబ్బందులకు గురయ్యారు.







# పేటలో భారీ వర్షం



- జిల్లా వ్యాప్తంగా 656 మి.మి వర్షం నమోదు

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 27 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. జిల్లాలో 656.6.మీ.మీ వర్షపాతం నమోదు అయింది.జిల్లాలో అత్యధికంగా నర్వ మండలంలో 89.4 మీ.మీ వర్షం కురియగా అత్యల్పంగా మక్తల్ మండలంలో 18.4 మీ.మీ వర్షపాతం నమోదు అయింది. జిల్లాలోని మిగతా మండలాల్లో దామరిగిద్ద మండలంలో 59.2 మీ.మీ,నారాయణపేట మండలంలో 54.6 మీ.మీ,ఉట్కూర్ మండలంలో 49.4 మీ.మీ, మాగనూర్ మండలంలో 30.6 మీ.మీ, కృష్ణ మండలంలో 31.4 మీ.మీ, మద్దూరు మండలంలో 80 మీ.మీ, కోసిగి మండలంలో 54.2 మీ.మీ, గుండుమాల మండలంలో 42 మీ.మీ, కొత్తపల్లి మండలంలో 42 మీ.మీ వర్షపాతం నమోదు అయింది. సాధారణ వర్ష పాతం 50.5 మీ.మీ ఉండగా 656.6 మీ.మీ వర్షం కురియడం విశేషం. వర్షం కురియడంతో వాతావరణం చల్లబడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రామపంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్



**మల్దకల్ మే27 (జనంసాక్షి):** మల్దకల్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సందర్శించారు. పింఛన్ దారులతో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ, అదనపు కలెక్టర్ నర్సింగరావు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ల లబ్ధిదారులను ఫోటోలను ఆయన దింపారు. వృద్ధాప్య,వితంతువు, వికలాంగుల పెన్షన్లు,ఒంటరి మహిళ పెన్షన్,చేనేత,బీడీ కార్మికులు,కల్లుగీత కార్మికులు ఆసరా పింఛన్లు వస్తున్న వారందరినీ గ్రామపంచాయతీకి వెరిఫికేషన్ కొరకు పెన్షన్ అతంటిఫికేషన్ అనగా ఆధార్ కార్డు ఫోటో దింపడం జరిగింది. మల్దకల్ గ్రామపంచాయతీకి కార్యాలయంలో వచ్చి ఆధార్ కార్డు ఫోటోను దిగిపోవాలని కోరారు.

# బక్రీద్ బందోబస్త్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- స్పందనలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు
- పికెట్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలి
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 27 (జనంసాక్షి):** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బందోబస్త్ విధులకు హాజరైన పోలీసు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన డ్యూటీ పాయింట్లలో సమయానికి హాజరై అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. డయల్-100 వాహనాలు అత్యవసర ఘటనలకు వేగంగా స్పందించాలని పేర్కొన్నారు. స్పందనలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పికెట్ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, సమయానికి నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, మహేష్, రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీలకు ప్రతి గర్భిణీనీ ప్రోత్సహించాలి

- హెల్ప్ డెస్క్ సేవల రికార్డుల ఆకస్మిక తనిఖీ
- మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. లక్ష్మణ్ నాయక్



**నాగర్‌కర్నూల్, మే 27 (జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నాగర్కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సేవలను బుధవారం నాడు మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి లక్ష్మణ్ నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ప్రతి గర్భిణికి హెల్ప్ డెస్క్ సేవలు వినియోగపడాలని, ప్రతి గర్భిణీని తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవం పొందే విధంగా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందే సేవలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ప్రసవానికి వచ్చుటకు 108 లేదా 102 సేవలు తప్పనిసరిగా వినియోగించాలని, ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత ఇంటికి చేరుటకు 102 వాహనాన్ని తప్పనిసరిగా వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజగోపాల చారి, ఓరుగంటి శ్రీనివాసులు, నరసింహ, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్కర్ జ్యోతి, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి.యాదగిరి, సుజాత, 102 వాహన జిల్లా మేనేజర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం



పెద్ద శంకరంపేట ,మే 27, (జనం సాక్షి) పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మంగళవారం రాత్రి కురిసిన వర్షాల నేపథ్యంలో వీరోజీపల్లి, జూకల్, బూరుగుపల్లి గ్రామాలలోని ధాన్యశీ కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో క్రాంతి కుమార్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వర్షాలకు తడిసిన ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ,నష్టం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండకుండా రవాణా వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ

### డిపిఓ యాదయ్య



కొల్చారం, మే 27,(జనం సాక్షి): కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీని డిపిఓ యాదయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామపంచాయతీని సందర్శించి రిజిస్టర్ లను తనిఖీ చేసి వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీకి తగు సూచనలు సలహాలు తెలిపారు. డిపిఓ యాదయ్యను గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సయ్యద్ మగ్దుమ్, గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, సెక్రటరీ అరుంధతి, వార్డు మెంబర్లు చాకలి అశోక్, జలగం సంతోష్, బుట్ట శ్రీనివాస్, సకినాల దీవెన, సగినాల యశోద, పట్నం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో-బైక్ ఢీకొని ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు



మొగుడంపల్లి, మే 27(జనం సాక్షి ): చిరాగ్‌పల్లి పోలీస్ పరిధిలోని గోవింద్‌పూర్ గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురు గాయపడ్డారు. మొగుడంపల్లి మండలం రాయిపల్లి తండా గ్రామానికి చెందిన ఆటో జహీరాబాద్ వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రం చించోలి తాలూకా చంద్రంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదంలో గాయపడిన నలుగురిని స్థానికులు వెంటనే జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలన్నికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చివరి గింజ వరకూ కొనుగోలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



కౌడిపల్లి మే 27,(జనంసాక్షి) ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, అధికారులకు సూచించారు. బుధవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయలపూర్,లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, మాట్లాడుతూ.. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య భవన నిర్మాణ పనులు ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట మే 27(జనం సాక్షి) మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సదాశివపేట మండలం మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను స్థానిక గ్రామ సర్పంచ్ దేవుని సంతోష్ గౌడ్ తో కలిసి నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మహిళ అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబన కోసం గొప్ప సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని, అందుకే మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సమైక్యాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ పంపుసెట్లు నిర్వహణ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆడబిడ్డ లే లబ్ధిదారులుగా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా ఉన్నతికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒగ్గ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాటల సిద్దన్న, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు,నాయకులు , కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కోహెడలో ఘనంగా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి



కోహెడ మే 27:( జనంసాక్షి ):- మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్.అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎంతో కీలకంగా ఉందని గుర్తు చేశారు. అంబేద్కర్ పై చదువులు చదువుకోవడానికి డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆరోగ్యం బాగాలేని సమయంలోనూ అంబేద్కర్ చదువుకు డబ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి ఆమె అని అన్నారు. బాబాసాహెబ్ చేపట్టిన ఉద్యమంలో ఎక్కడ ఆటంకాలు కలుగకుండా సహకరించిన గొప్ప త్యాగ మూర్తి అని అన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు, ప్రజా రాజ్యాధికార పార్టీ నాయకులు మంతిని శ్రీకాంత్ ,తోట చంద్రయ్య, రజిత బాబు, పోచమ్మ తదితరులు ఉన్నారు.

## నాగులపల్లిలో మహిళలు, బాలల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం



తూప్రాన్, మే 27( జనం సాక్షి): ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 డేస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉమెన్ వీక్‌లో మూడవ రోజు నాగులపల్లి గ్రామంలో మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు మరియు హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీస్ అత్యవసర సేవలు, 181 మహిళా హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించారు. అలాగే పోష్ చట్టం-2013, గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం వంటి కీలక చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ బాల్య వివాహాలు, మహిళలపై హింసను అరికట్టేందుకు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, డాక్టర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు. మహిళల భద్రత, బాలల సంక్షేమంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.

## మహిళలు ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగ పరుచుకోవాలి: ఎంపీడీఓ మంజుల




ఝరాసంగం,మే27(జనం సాక్షి): మహిళలు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీఓ మంజుల అన్నారు. బుధవారం ఝరాసంగం మండల కేంద్రంలోని పేదరిక నిర్మూలనా సంస్థ కార్యాలయంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలోని మహిళా వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు నిర్వహించిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి భవనాలు మంజూరు చేసిందని వాటిని సర్పంచ్లకు చెప్పి పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం నిర్వాహణలో మహిళలు బాధ్యత వహించి గ్రామాలను పారిశుద్య రహితంగా తయారు చేయాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ సుశీల మాట్లాడుతూ గ్రామాలలో బాల్య వివాహాలు జరుగకుండా చూడాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఆమె తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలు లైంగిక దాడికి గురి కాకుండా అరికడతామని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్, ఏపీఎం బాగయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధ, చైల్డ్ వుమెన్ వెల్ఫేర్ అధికారులు, అడ్వకేట్స్ రజినీ ప్రియ, శంకర్, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దిక్కుతోచని స్థితిలో అన్నదాతల పరిస్థితి

## వడ్ల కల్లాలను పరిశీలించిన గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు



**కొల్చారం, మే 27,(జనం సాక్షి):** కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు రైతులతో కలిసి కల్లాలను పరిశీలించారు.రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో వడ్ల కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం అద్దం పట్టినట్టు కనిపిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ టిఆర్ఎస్ నాయకులు దత్తు రావు అరే శివాజీ అజయ్ కృష్ణ శేఖర్ చంద్రయ్య భాగయ్య మల్లేశం దేవయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా చేస్తున్నాం .. సమస్యలు పరిష్కరించండి



**పాపన్నపేట, మే 27 (జనంసాక్షి) :** తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వి.ఏ.ఓలు శాంతియుత సమ్మెకు దిగారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో అ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో రాష్ట్రంలో 17.667 మంది వీఎఓ లుగా పనిచేస్తూ మహిళా సంఘాలను సామాజికంగా,ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి సంవత్సరాలుగా సేవాలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,ప్రమాద భీమా,ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనేపరిష్కరించాలన్నారు.వీఎఓలుప్రతిభ,దాసు,నర్సింలు,మంగదేవి,అనిత,మమత,భాగ్యలక్ష్మీ,దుర్గేష్,సాయిలు,బషీర్ తదితరులు పాల్గొన్నారు .

# ఆధునిక భారత రూపశిల్పి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ



**మక్తల్, మే 27 (జనంసాక్షి)** భారతదేశ తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత రూపశిల్పి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బుధవారం మక్తల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు, మాజీ జెడ్పీటీసీ జి. లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కట్ట సురేష్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బి. గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి రవికుమార్ పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ తొలి ప్రధానమంత్రిగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి భారత అభివృద్ధికి నాంది పలికారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. నెహ్రూ హయాంలోనే దేశవ్యాప్తంగా అనేక ప్రాజెక్టులు నిర్మించడంతో పాటు పలు పారిశ్రామిక సంస్థలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయన వేసిన అభివృద్ధి పునాదులే నేడు దేశం ఆర్థికంగా ముందంజలో నిలవడానికి కారణమయ్యాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేశ్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, సాలంబిన్ ఉమర్ బస్రవి, నాగరాజ్, అంజి, కో-ఆప్షన్ సభ్యుడు వల్లంపల్లి లక్ష్మణ్, నాయకులు వాకిటి శ్యామ్, కావలి రాజేందర్, నీలగౌడ్, శంకర్, నగేష్, గోవర్ధన్, భాస్కర్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధితో పనిచేస్తా

## ఉర్కొండ నూతన ఎస్సైగా రమాదేవి బాధ్యతలు స్వీకరణ



**ఉర్కొండ మే 27, ( జనం సాక్షి ) ;** ఊర్కొండ మండల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఎస్ఐగా నియమితులైన రమాదేవి మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, గ్రామాల్లో గంజాయి, అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై సత్వరమే స్పందిస్తామని ఎస్ఐ రమాదేవి స్పష్టం చేశారు.

# ప్రొఫెసర్ కే. నాగేశ్వర్‌పై అక్రమ కేసు అరెస్టు యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి



**నారాయణపేట మే 27(జనం సాక్షి):** ప్రముఖ విద్యావేత్త, రాజకీ య విశ్లేషకులు, మాజీ ఎమ్మె ల్సీ ప్రొఫెసర్ కే. నాగేశ్వర్ పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్ర మంగా కేసు నమోదు చేయ డాన్ని, ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నించ డాన్ని సీపీఎం నారాయణపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కార్యదర్శి బి.వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమాజంలో జరుగుతున్న పరిణామాలపై, ప్రజా వ్యతిరే క విధానాలపై నిరంతరం నిష్పక్షపాతంగా విశ్లేషణాత్మ కంగా మాట్లాడే ప్రొఫెసర్ నాగేశ్వర్ గొంతు నొక్కేందుకే ఈ అక్రమ కేసులు బనాయిం చారన్నారు.ప్రశ్నించే గొంతుక లపై పోలీసులను ప్రయో గించి భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని పరిహసిం చడమే అన్నారు. ఇది ము మ్మాటికీ భావప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి అన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పెట్టిన అక్రమ కేసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ మే బేషరతుగా ఉపసంహరిం చుకోవాలనీ. అరెస్టు ప్రయ త్నాలను విరమించుకో వాలనీ డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో విమర్శ లను, విశ్లేషణలను స్వీకరిం చాల్సింది పోయి, ఇలా అక్ర మ కేసులతో వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ కు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటిస్తోంద న్నారు. ఈ అక్రమ కేసులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులంతా కలిసికట్టుగా పోరాడాలనీ కోరారు. ఇలాంటి నిర్బంధ చర్యల ద్వారా ప్రజాస్వామ్య గళాన్ని నొక్కలేరని, ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తప్పవని హెచ్చరించారు.

# విద్యుత్ ప్రమాదంతో ఎద్దు మృతి

- రైతుకు లక్ష రూపాయల వరకు నష్టం
- విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణం



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కుర్వ లింగన్నకు చెందిన ఎద్దు విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందింది.గ్రామస్థుల వివరాల ప్రకారం, రాత్రి సమయంలో పొలం సమీపంలో తిరుగుతున్న ఎద్దు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఉదయం గమనించిన రైతు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.మృతి చెందిన ఎద్దు వ్యవసాయ పనులకు ఉపయోగపడేదని, దీని విలువ సుమారు రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఉంటుందని రైతు లింగన్న తెలిపారు. ఒక్కసారిగా ఎద్దు మృతి చెందడంతో తాము తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# నాణ్యమైన విత్తనాల అమ్మాలిలేకపోతే చర్యలు తప్పవు



**మల్దకల్ మే 27(జనంసాక్షి)** మండల పరిధిలోని విత్తన దుకాణదారులు న్యాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్,ఎస్ఐ శ్రీహరి పోలీస్ సిబ్బంది కలిసి బుధవారం మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండల అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని విత్తన దుకాణాలలో షాప్ లోని రికార్డలను,బిల్ బుక్కులను పరిశీలించారు.విత్తన డీలర్లు తప్పకుండా న్యాణామైన విత్తనాలు మాత్రమే విక్రయించి,రైతులకి రసీదు ఇవ్వాలని ఆదేశించారు. లైసెన్స్ లేకుండా గ్రామాలలో విత్తన వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామనిఎస్ఐ శ్రీహరి తెలిపారు.రైతులు కచ్చితంగా లేబుల్ ఉన్న విత్తన ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.వీరు వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సేవలు ఆదర్శం



**చేర్యాల (జనంసాక్షి) మే 27:** స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలిప్రధాని, నవభారత నిర్మాత, భారతరత్న స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజె మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో పారిశ్రామికీకరణ, శాస్త్రీయ దృక్పథం, ప్రాజెక్టుల నిర్మాణానికి ఆధునిక దేవాలయాలు నెహ్రూ వేసిన పునాదులు అని, దేశ ఆర్థిక ప్రగతికి ఆయన ప్రవేశపెట్టిన పంచవర్ష ప్రణాళికలు, విదేశాంగ విధానం అలీనోద్యమం ఎంతో దోహదపడ్డాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, కాటం సంజీవయ్య, దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ ఆరా

**- వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం**
**- పీహెచ్‌సీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**
**- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**అచ్చంపేట మే26 (జనంసాక్షి):** నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఎన్ఎం కిట్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కిట్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, అత్యవసర సేవలకు ఉపయోగించే సామగ్రి గురించి సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం కిట్టులో పాము కాటు, కుక్క వ్యాక్సిన్ లు, పిల్లలకు అందించే వ్యాక్సిన్లు ఉన్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రా యాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉం టున్నారా, మందులు సరిపడా ఉన్నాయా, రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైద్య అధికారులను హెచ్చరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : పిఆర్‌టియు

**నారాయణపేట, మే27 (జనంసాక్షి):** పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించే ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్ధన్ రెడ్డి,ప్రధాన కార్యద ర్శి పల్లె వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆదర్శ బిఈడి కాలేజీలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల విద్యను పూర్తిచేసు కుని ఉన్నత విద్యకు వెళ్తున్న జిల్లాలోని ప్రభుత్వ యాజ మాన్యంలోని అన్ని రకాల ప్రభుత్వ,జిల్లా పరిషత్, కేజీ బీవీ, మోడల్,అన్ని రకాల గురుకుల పాఠశాలలలో చదివి ప్రతి పాఠశాల నుండి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ప్రోత్సహించుటకు, అదే విధంగా ఇంతటి చక్కటి ఫలితాలు సాధించడానికి అహర్నిశలు కృషిచేసిన పాఠశాలల ఉపాధ్యాయ బృందమును ప్రోత్సహించుటకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఈ నెల తేదీ 29 నాడు శుక్రవారం అంజన గార్డెన్లో ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డి ఎచ్. ప్రియాంక,జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజు, పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధా న కార్యదర్శిలు,స్థానిక ప్రజా ప్రతినిధులు విద్యాశాఖ అధికారులు పాల్గొంటున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో



విద్యార్థులు తల్లిదండ్రులు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంఘ కార్యకర్తలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో నారా యణ పేట మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణ మండలం అధ్యక్షులు దండు శేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ధర్నా

**- తహసిల్దార్‌ను నిర్బంధించిన రైతులు**
**- రైతులకు మద్దతుగా బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు**
**- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర కోనాలని డిమాండ్**

**చిన్నంబావి మే 27 (జనంసాక్షి):** చిన్నంబావి మండల కేంద్రంలోని వెలగొండ గ్రామంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే కొనుగోలు చేసే ధాన్యాన్ని తక్షణమే లారీలు పంపించి లోడ్ చేయించాలని రైతులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతుగా బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు రైతులకు మద్దతుగా అక్కడికి చేరుకొని ధర్నాకు దిగారు. రైతులు తహసిల్దార్ శ్రీనివాస్‌ను ఐకెపి సెంటర్‌లో నిర్బంధించి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రోజుల తరబడితడిసిన పేరుకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపుగా కాంట చేసిన ధాన్యపు సంచులు 8 వేలకు పైగా ఉన్నాయని రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి పోయాయని తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనాలని ఆయన డిమాండ్ చేశారు. లారీలు వచ్చి ధాన్యాన్ని తరలించేంతవరకు రైతులతో కలిసి అక్కడి నుంచి కదిలేది లేదని సుధాకర్ రావు అన్నారు. ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.







ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, ధారాసింగ్, కురువ చిన్న మల్లయ్య, సంపత్ కుమార్, గోపాల్, ప్రణీత్ కుమార్ గౌడ్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సాగు పనుల్లో రైతన్న బిజీబిజీ

**రాజోలి, మే27 (జనంసాక్షి):** ఎండలతో వెలవెలబోయిన పొలాలు ఇప్పుడు పచ్చదనానికి స్వాగతం పలుకుతున్నాయి. తొలకరి జల్లులు కురుస్తుండటంతో గ్రామాల్లో మళ్లీ వ్యవసాయ సందడి మొదలైంది. రైతన్నలు వానకాలం సాగు పనుల్లో బిజీబిజీగా మారారు. దుక్కులు దున్నడం, విత్తనాలు సిద్ధం చేసుకోవడం, పొలాలను సాగుకు అనుకూలంగా మార్చడం వంటి పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. తెల్లవారుజామునే ఎద్దులు, ట్రాక్టర్లతో పొలాలకు చేరుకుని పనులు ప్రారంభిస్తున్నారు. మట్టివాసన మధ్య చెమట చిందిస్తూ భూమిని దున్నుతున్న రైతన్న కళ్లలో ఈసారి మంచి పంటపై ఆశ స్పష్టంగా కనిపిస్తోంది. చేతిలో విత్తనాలు పట్టుకుని “ఈ ఏడాది అయినా ప్రకృతి కరుణించి మంచి దిగుబడి ఇవ్వాలి” అంటూ ఆకాశం వైపు ఆశగా చూస్తున్నాడు. రైతు చెమటతో తడుస్తున్న నేల వాన చినుకులతో తడిసిన పొలం రెండూ కలిసి కొత్త పంటకు ప్రాణం పోస్తున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతన్నలు ఎక్కువగా పత్తి సాగుకే మొగ్గు చూపుతున్నారు.

# బక్రీద్ పండుగకు ఏర్పాట్లు పూర్తి



**అమరచింత, మే27 (జనంసాక్షి):** పవిత్ర బక్రీద్ (ఈద్ హు జుహ) పండుగను పురస్కరించుకొని బుధవారం అమరచింత మున్సిపాలిటీ అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అమరచింత మండల కేంద్రంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన చేసే ప్రాంతం తో పాటు పరిసర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది చెత్తాచెదారం కంపచెట్లను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఈద్గాలో టెంట్లు కార్పెంటర్లను వేయించారు. మండల కేంద్రానికి జరిగే ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొనడానికి నాగల కడుమూరు, పామిరెడ్డిపల్లి, కొంకన్వానిపల్లి, ధర్మాపూర్, సింగంపేట, మస్తీపూర్ తదితర గ్రామాల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్య లో ప్రార్థనల కోసం తరలివస్తారు. బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల కు వచ్చే ముస్లింల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సౌకర్యంను పురపాలక అధికారులు ముస్లింల ప్రార్థనల కోసం ప్రత్యేక వసతులను ఏర్పాటు చేశారు.

## పిడుగుల గర్జనతో
# వణికిన మల్దకల్ మండలం

**- ఉరుములు,మెరుపులతో తెల్లవారుజామున భారీ వర్షం**

**మల్దకల్ మే 27(జనంసాక్షి):** మల్దకల్ మండలంలోనిబుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో మల్దకల్ మండలం దద్దరిల్లింది. ఆకాశాన్ని చీల్చిన పిడుగుల గర్జనతో ప్రజలు ఉలిక్కిపడగా, వెంటనే కురిసిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షంతో పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం ఊరటనిచ్చింది.చల్లని గాలులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో ప్రజలు ఉపశమనం పొందారు.మరోవైపు, వాతావరణంలో మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటల నుండి ప్రారంభమైన ఉరుములు మెరుపులు పిడుగులతో భారీ వర్షం కురిసింది.ఈ వర్షం రాకతో మండలంలోని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భయంకరమైన పిడుగులతో ప్రజలు రైతులు భయాందోళనలకు గురికాగా ఉదయం 6 గంటల వరకు పిడుగుల,ఉరుములతో వర్షం కురిసింది.

# నిర్లక్ష్యం పట్టపగలే వెలుగుతుంది

**- నియంత్రణ లేక వృధా అవుతున్న గ్రామపంచాయతీ సొమ్ము**
**- నిర్లక్ష్యపు వైఖరిలో పంచాయతీ అధికారులు**



**మొగుడంపల్లి, మే27 (జనంసాక్షి):** మండల పరిధిలోని గ్రామాలలో నెలకొల్పిన వీధిలైట్లు నిరంతరం రాత్రి, పగలు అనే తేడా లేకుండా నిర్లక్ష్యం పట్టపగలే వెలుగుతున్న గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం దర్శనమిస్తుంది. అసలే గత రెండు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో నిధుల సమస్యతో సతమతమవుతున్న తరుణంలో ఇలా రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరం వీధిలైట్లు వెలగడం వలన గ్రామపంచాయతీ సోము వృధా పాలవుతుంది. అన్ని గ్రామస్తులు ఆరోపించారు. వీధిలైట్లు ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు కనీసం వీధిలైట్లను కనీసం ఆన్, ఆఫ్ చేసే విధానాన్ని అమలు చేయకపోవడంతో నిత్యం వీధి లైట్లు రాత్రి, పగలు అనే తేడా లేకుండా వెలుగుతున్నాయని ఆ సందర్భంలో విద్యుత్ లైట్లు వెలగకుండా పూర్తిగా పనికిరాకుండా పోతాయని గ్రామస్తులు ఆరోపించారు. ఇలా నిత్యం వీధిలైట్లు వెలగడంతో కరెంట్ వృధాకావడమే కాకుండా ఆ భారం కాస్త గ్రామపంచాయతీ పైన పడుతుందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లకు నియంత్రణ విధానాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ వృధా కాకుండా గ్రామ పంచాయతీ పై పడేటువంటి అదనపు సొమ్ము వృధా కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్తుల కోరారు.

## నిరుపేదకు సీఎం సహాయనిధి అండ...

**- రూ.లక్ష ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే**



**రామచంద్రాపురం, మే27 (జనంసాక్షి):** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ ఇందిరా నగర్ కాలనీకి చెందిన నోముల నరసింహ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం సీఎం ఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.లక్ష విలువైన ఎల్ఓసిని బుధవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే నర్సింహగౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**చిన్న శంకరంపేట, మే27 (జనంసాక్షి):** అప్పుల బాధతో ఓ రైతు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన బోయిన రాజయ్య తన కున్న కొద్ది పొలంలో బోర్ వేశారు పంటలు దిగుబడిదాకా హైదరాబాదుకు వలస వెళ్లి కూలి పనులు చేసుకుంటూ ఉన్న ముగ్గురు పిల్లలను నడుపుతుండేవాడు. హైదరాబాదు నుండి ఇంటికి వచ్చి అప్పుల బాధలు ఉన్నాయని తన భార్య కుమారుడుతో చెప్పి మనస్థాపానికి గురై బుధవారం ఓ గదిలో తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి భార్య ఎల్లవ్వ ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు బోయిని మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శివానందం కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఐకెపి సెంటర్లు, రైస్ మిల్లులను

# సందర్శించిన పేట తాసిల్దార్ ప్రభుదాస్



**పెద్ద శంకరంపేట, మే27 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మంగళవారం రాత్రి భారీ వర్షాల నేపథ్యంలో ఐకెపి సెంటర్లను, రైస్ మిల్లులను బుధవారం పేట తాసిల్దార్ ప్రభుదాస్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షం కారణంగా ఐకెపి సెంటర్లలో గొట్టిముక్కుల 1800, కమలాపూర్ 500, జూకల్ 500 ధాన్యం సంచులు తడిసిపోయాయని తెలిపారు. ఆరేపల్లి గ్రామంలో ఎలాంటి నష్టం జరగలేదు అన్నారు.మెదక్ డిఎంసిఎస్, డిసిఎస్ఓ అధికారులు తడిసిన ధాన్యాన్ని సిద్ధి వినాయక రైస్ మిల్లు యజమానులతో మాట్లాడి వెనువెంటనే వరి ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. ఆన్ లోడింగ్ విషయమై సిద్ధి వినాయక, వీరభద్ర రైస్ మిల్లులను సందర్శించారు. ప్రస్తుతం సప్తగిరి రైస్ మిల్ మాత్రమే ధాన్యం అన్లోడింగ్ చేస్తుందన్నారు. వీరభద్ర రైస్ మిల్లులో అన్లోడింగ్ చేయకపోవడంతో వెంటనే ప్రారంభించాలని కోరారు. గోదాంలో ఉన్న పాత స్టాక్ తొలగించిన తర్వాత అన్లోడింగ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తాలు తరుగు పేరుతో రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు భూమయ్య**
**- వ్య.కా.స ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి**




**చేర్యాల మే 27 (జనంసాక్షి) :** వరి ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని బీకేఎంయూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈరి భూమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చేర్యాల డిప్యూటీ తహసిల్దార్ ఆశాజ్యోతికి వినతిపత్రం అందజేశారు. రైతులు ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో కాంటా వేసి రైస్ మిల్లర్లకు తీసుకెళ్తే ఒక్కో బస్తా 41 కిలోల భర్తీ ఉండగా రెండు కిలోల నర చొప్పున కట్ చేసి దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని రైతుల ధాన్యాన్ని తాలు, తరుగు పేరుతో విచ్చలవిడిగా కట్ చేయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నంగి కనకయ్య, ఈరి శ్రీనివాస్, మల్లేశం, రాజిరెడ్డి, రాజు,బీరయ్య, ఉన్నారు.

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనితను

# పరామర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, మే27 (జనంసాక్షి):** అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం ముద్దాయిపేట గ్రామానికి చెందిన అనిత సంగారెడ్డి మెడికల్ కాలేజీలో కాంట్రాక్టు పద్ధతిన శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆమె మూడు నెలలుగా జీతం రావడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పందించారు. బుధవారం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అనితను ఎమ్మెల్యే పరామర్శించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన ఆమెతో మాట్లాడి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తమ కుటుంబంలో కొనసాగుతున్న భూ వివాదాలు, తరచూ జరుగుతున్న గొడవల కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఈ నిర్ణయం తీసుకున్నానని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే జీతం విషయంలో గత నెల జీతం ఇప్పటికే అందుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో పోలీస్ స్టేషన్‌కు రావాలని సమాచారం రావడంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రత్యేకంగా వ్యక్తిని పంపించి ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వేతనాల సమస్యల వల్ల ఎవరూ ఆత్మహత్యాయత్నాలకు పాల్పడొద్దని సూచిస్తూ, ప్రతి కార్మికుడికి తాము అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్, శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మనీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



### వరికొనుగోలు

## కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



**మహమ్మదాబాద్, మే27 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రంతో పాటు గాదిర్యాల్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మండల తహసీల్దార్ విద్యా సాగర్ రెడ్డి, బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ,తూకాలు,రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన తూకం వేసి లారీలకు లోడ్ చేయాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు ఏర్పాటు చేసి వడ్లు నానకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడిన తహసీల్దార్, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామని తెలిపారు.

ధాన్యం అమ్మకాల విషయంలో సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం నిర్మల,సీసీ కిష్టయ్య, జిపిఓ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు

### పోతంశెట్టిపల్లి

## గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ

**- డిపిఓ యాదయ్య**

**కొల్చారం, మే27, (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీని డిపిఓ యాదయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీని సందర్శించి రిజిస్టర్‌లను తనిఖీ చేసి వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేసి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీకి తగు సూచనలు సలహాలు తెలిపారు. డిపిఓ యాదయ్యను గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సయ్యద్ మగ్దుమ్, గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, సెక్రటరీ అరుంధతి, వార్డు మెంబర్లు చాకలి అశోక్, జలగం సంతోష్, బుట్ట శ్రీనివాస్,సకినాల దీవెన, సగినాల యశోద, పట్నం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రథమ ధ్యేయం ముందుకు సాగుతున్న

**ఖిల్లా ఘనపురం,27మే, (జనంసాక్షి):** గ్రామ అభివృద్ధి ప్రథమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకులు ఆగారం ప్రకాష్ చేస్తున్న పనులపై సర్వత్ర గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్న తెలిసిన వెంటనే ఆ సమస్యని శాశ్వత పరిష్కారం చేస్తున్నారని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు, మంగళవారం కురిసిన భారీ వర్షాలకు 13వ వార్డు లో ఉన్న పాత ట్రాన్స్ఫారం మొరాయించడంతో ప్రజలకు విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని గమనించినా ప్రకాష్ సమస్యలను తీరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# జిల్లాలో ఘనంగా మహిళా భద్రత, రక్షణ వారోత్సవాలు

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 27 (జనంసాక్షి): మహిళలు భయభ్రాంతులకు గురికాకుండా జీవించే వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమాల నేపథ్యంలో... నిర్వహిస్తున్న మహిళా భద్రత, రక్షణ వారోత్సవాలలో భాగంగా...బుధవారం లైంగిక, వేధింపుల నిరోధక చట్టం 2013 మీద కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో... మహిళా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని బిజిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఇన్చార్జి డి.డబ్ల్యూవో స్వరూప జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ప్రతీ కార్యాలయంలో స్త్రీలకు భయరహితమైన, సమానమైన, గౌరవప్రదమైన పని వాతావర ణం ఉండాలన్నారు. ప్రతీ ఆఫీస్ లో ఇంట ర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఉండాలని... లైంగిక వేధింపులు ఎదుర్కొనే బాధితులు మౌనంగా ఉండకూడదని... ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన జిల్లాకి సంబం




ధించిన కమిటీలను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయ డం జరిగిందన్నారు. సకాలంలో బాధిత మహిళ తన ఫిర్యాదును ఇవ్వాలని... నిష్పక్ష పాతంగా, గోప్యంగా విచారణ జరుగుతుంద న్నారు. మహిళలపై జరిగే లైంగిక వేధింపుల చర్యలను నివారించడం, నిషేధించడం, పరిష్క రించడం ద్వారా కార్యాలయాలను మహిళలకు సురక్షితంగా మార్చే లక్ష్యంతో రూపొందించిన ఈ చట్టం మహిళలకు ఒక మంచి అవకాశ మన్నారు. పనిప్రదేశాల్లో మహిళలు ప్రశాంతంగా తమ విధులను నిర్వ ర్తించినప్పుడే... కుటుం బ బాధ్యతలలో పూర్తి స్థాయిలో నిమగ్నమవు తారన్నారు. ఇన్చార్జ్ డిడబ్ల్యుఓ స్వరూప మాట్లా డుతూ... సమాజ అభివృద్ధికి, మహిళల భద్రత, గౌర వం, స్వే చ్ఛ చాలా కీలకమని తెలి పారు. మహిళలు భయభ్రాంతులు లేకుండా జీవించే వాతావర ణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలను గౌరవించడం మన సంస్కృతి, మహిళలు సురక్షితంగా ఉంటేనే కుటుంబం సురక్షితంగా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ అంబ దాస్ రాజేశ్వర్ , ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి స్వరూప, వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామస్థాయి మహిళా ఉద్యో గులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోర వైఫల్యం

**- వర్షాలకు తడిసిన ధాన్యం - కన్నీరు మున్నీరవుతున్న రైతన్నలు**
**- పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే, అధికారులు**




ఉర్కొండ మే27, (జనంసాక్షి); మండలంలోని గ్రామాలతో పాటు మాధారం గ్రామంలో ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారిందని ప్రభుత్వం సమయానికి కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం రోజులుగా రైతులు తమ ధాన్యాన్ని ఖల్లాలలో నిల్వ ఉంచి ప్రభుత్వ కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో మంగళ వారం రోజు కురిసిన వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిసి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, మూడురోజులకు ఒక లారీ మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం వల్ల వందలాది మంది రైతులు రోజుల తరబడి తమ వంతు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సరైన రవాణా సదుపాయాలు, కొనుగోలు వేగం లేకపోవడంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయి.

వర్షానికి తడిసిన ధాన్యం నాణ్యత తగ్గిందనే పేరుతో కొనుగోలు కేంద్రాల్లో అధికారులు క్వింటాలుకు 8 నుండి 12 కిలోల వరకు కోత విధించడం రైతులపై మరింత భారంగా మారింది. ఒకవైపు పంట నష్టం, మరోవైపు అధిక కోతలతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు.

స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ సమస్యపై పూర్తిగా మౌనం పాటించడం రైతుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు మాట్లాడుతూ.. మాధారం గ్రామంలోని ధాన్యాన్ని వెంటనే వేగంగా కొనుగోలు చేయాలి. రోజుకు సరిపడా లారీలను ఏర్పాటు చేయాలి. వర్షానికి తడిసిన ధాన్యానికి ప్రత్యేక సడలింపులు ఇవ్వాలి. నాణ్యత పేరుతో జరుగుతున్న అధిక కోతలను వెంటనే నిలిపివేయాలి. రైతులకు నష్టపరిహారం ప్రకటించాలి. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత కల్పించాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్య లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున భారత రాష్ట్ర సమితి పార్టీ రైతుల తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వీరారెడ్డి హెచ్చరించారు.

# రంగాయపల్లి శివారులో జోరుగా సాగుతున్న అక్రమ మట్టి దందా?

- అక్రమ దారులపై అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలి
- ప్రజా సంపదను కాపాడాల్సిన బాధ్యత స్థానిక నాయకులదే
- రంగాయపల్లి కొండాపూర్ మధ్య మట్టి దందా
- రాత్రివేళలో ప్రభుత్వ భూముల్లో జెసిబిల టిప్పర్లతో మట్టి తరలింపు
- మట్టి అక్రమార్కులకు అడ్డుకట్ట వెయ్యాలని గ్రామస్తుల డిమాండ్
- భూగర్భ సంపదను కొల్లగొడుతున్న అక్రమార్కులు
- మట్టి దందాను వృత్తిగా ఎంచుకున్న అక్రమార్కులు

మనోహరాబాద్ మే28 (జనంసాక్షి):

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని రంగాయపల్లి శివార్లో జోరుగా సాగుతున్న అక్రమ మట్టి దందా కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం అక్రమ దారులపై అధికారులు మట్టి దందా చేసే అక్రమార్కులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి మండల కేంద్రం లో మట్టి దందా జోరుగా సాగుతున్నప్పటికీ పట్టించుకునే నాదుడే లేరు రంగాయపల్లి కొండాపూర్ మధ్య రాత్రి వేళలో ప్రభుత్వ భూముల్లో జెసిబిల టిప్పర్ల ద్వారా జోరుగా మట్టి తరలింపు మండల పరిధిలో రోజు రోజుకు పరిశ్రమల సంఖ్య పెరగటం వలన మట్టి దందా అక్ర



మార్కుల ఆగడాలు పెరిగిపోతున్నాయి మట్టి దందా అక్రమార్కులకు అడ్డుకట్ట వెయ్యాలని గ్రామప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పారిశ్రామిక వాడలో కొంతమంది మట్టి దందాను వృత్తిగా ఎంచుకున్న అక్రమా ర్కులు ప్రకృతిలోని భూగర్భ సంపదను రోజురోజుకు కొల్లగొడుతున్న అక్రమార్కులు కొంతమంది మట్టి దందా అక్రమార్కులు పర్మిషన్ ముసుగులో గోప్యంగా సాగిస్తున్న దందా ఈ అక్రమ కార్యకలాపాలకు అడుకట్ట వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు ప్రభుత్వ అధి కారులు తక్షణమే తనిఖీలు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవా లని ప్రజలు అధికారులను కోరారు

# తడిచిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

చిన్నశంకరంపేట, మే 27(జనంసాక్షి):

అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మెదక్ ఆర్డిఓ రమాదేవి అన్నారు. బుధవారం చిన్న శంక రంపేట మండలంలోని కొనుగోలు కేంద్రం లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొను గోలు చేస్తామని లారీలను కూడా పంపిస్తా మని రైతులకు భరోసా ఇచ్చారు. వీరితోపాటు తహసిల్దార్ మాలతీ, సర్పంచ్ ఆకుల సంతోషి నవీన్, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

- అల్లా దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి
- బక్రీద్ పండుగ శుభాకాంక్షలు
- యువనేత వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు, మే27, (జనంసాక్షి):

బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పర్వదినం సంద ర్భంగా యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్ష లు తెలిపారు. భక్తి,త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంత లను నింపాలని ఆకాంక్షించారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే గొప్ప సందే శాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఎంతోభక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కోవాలన్నారు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయం



తో ముందుకు సాగాలన్నారు. అల్లాహ్ ఆశీ స్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. ఈ సంవత్సరం హజ్ యాత్ర పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. అల్లా దయ తో ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## మద్దూరు మండల సర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మద్దూరు మే 27 (జనంసాక్షి): నారాయణ పేట జిల్లా మద్దూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమై మండల సర్పంచుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్కయపల్లి గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉపాధ్యక్షుడిగా హన్మే నాయక్ తండ సర్పంచ్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప, కార్యదర్శిగా చింతల్ దిన్నె గ్రామ సర్పంచ్ మహిపాల్, కోశాధికారిగా చెన్వార్ గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డిని ఎన్నుకున్నారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజుద్దీన్**

మెదక్, మే 27 (జనంసాక్షి):



జూన్ 02 వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నూతనంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ హాఫీజుద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ జీవిత బీమా రాష్ట్ర ప్రజలకు కోటి 15 లక్షలమందికి ఐదు లక్షల బీమా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ప్రజల శ్రేయస్సుకే పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గత పాలకులు రాష్ట్ర ప్రజల కోసం భీమా సౌకర్యం కలిగించలేదని ఇప్పుడు ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల బాగు కోసం పరితపించి మా నాయకుడు ఇందిరమ్మ భీమ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు. జూన్ 2వ తేదీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ పథకాన్ని అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన నాన్న

**- తండ్రి కలలకు రూపం ఇచ్చిన కుమార్తెలు**
**- కష్టం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే**
**- ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తాజుద్దీన్**
**- ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఇద్దరు కుమార్తెలను ఘనంగా సన్మానించిన ఎస్పీడి. వి.శ్రీనివాస రావు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 27 (జనంసాక్షి):** కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్యం... కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, పట్టుదల, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తుకుంది. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు. అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే... ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎస్సై నరేష్, రైటర్ శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

# రామానంద చటర్జీ జయంతిని అధికారికంగా ప్రకటించాలి

**- రామానంద చటర్జీ ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు చారి**



**కౌడిపల్లి మే27, (జనంసాక్షి):** భారతదేశ మొట్టమొదటి జర్నలిస్టు రామానంద చటర్జీ జయంతి, వర్ధంతిని అధికారికంగా ప్రకటించాలి. భారతీయ పాత్రికేయ పితామహుడిగా విస్తృతంగా గౌరవించబడ్డ ఆయన ఒక ప్రఖ్యాత పాత్రికేయుడు, సంపాదకుడు జాతీయవాద ఆలోచనపరుడు, ఆయన అత్యంత ప్రభావవంతమైన బెంగాలీ పత్రిక ప్రవాసి (1901) ఆంగ్ల దినపత్రిక ది మోడర్న్ రివ్యూ,(1907) అనే పత్రికలను స్థాపించారు. ఆయన ప్రచురణలు భారత స్వాతంత్ర ఉద్యమానికి సామాజిక సంస్కరణలకు సాంస్కృతిక చైతన్యానికి కీలకమైన మేధోపరమైన వేదికను అందించాయి. ఆయన ముఖ్య ముఖ్యాంశాలు జాతీయవాద స్వరం ఆయన తన ప్రచురణల ద్వారా బ్రిటిష్ వలస పాలనను ధైర్యంగా విమర్శించి భారత స్వాతంత్రం కోసం వాదించారు. 1926లో ఆయన అంతర్జాతీయ స్థాయి ఎంతగా పెరిగిందంటే లీగ్ ఆఫ్ నేషన్స్ ( ఐక్యరాజ్యసమితికి పూర్వగామి ) భారతీయ ద్రుక్ పదాలకు ప్రాతినిధ్యం వహించడానికి ఆయనను జెనీవా కు ఆహ్వానించింది. ఆయన జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రకటించినప్పుడే చటర్జీకి, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు అరుదైన గౌరవం దక్కుతుంది. రేపు ( మే 29, 2026 )శుక్రవారం రోజు మెదక్ జిల్లా కౌడిపల్లిలో రామానంద చటర్జీ పేరుతో ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్ లో ఆయన 161వ జయంతి వేడుకను నిర్వహించబోతున్నాం. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, జర్నలిస్టు నాయకులు, పెద్ద ఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని కోరుతూ మీ రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు చారి జనం సాక్షి విలేఖరి కౌడిపల్లి సెల్ నెంబర్ : (9701987957)

# ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- చెర్యూకర్ గ్రామ సర్పంచ్ - బచ్చలకూర శ్రీనివాసులు**



**వెల్దండ మే 27 (జనంసాక్షి) :** భక్తికి,త్యాగానికి,సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని చేర్యూకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పేర్కొన్నారు,బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు,దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# అధికారుల నిర్లక్ష్యం - ట్రాన్స్పోర్ట్ అసమానత

**- అధికారుల నిర్లక్ష్యం - ట్రాన్స్పోర్ట్ అసమానత**



**మెదక్ మే 27 (జనంసాక్షి):** అధికారుల నిర్లక్ష్యం మరియు శ్రీ బాలాజీ ట్రాన్స్పోర్ట్ నిర్లక్ష్యం వల్ల వడ్ల కొనుగోలు జాప్యం జరుగుతుంది సివిల్ సప్లై డిఎం జగదీష్ కుమార్ ట్రాన్స్పోర్ట్ నాగభూషణంకు ఫోన్ చేసి లారీ పంపిమని మూడు రోజులుగా చెప్పిన లెక్కచేయని ట్రాన్స్పోర్ట్ యజమాన్యం వారివల్ల మంగళవారం రాత్రి భారీ వర్షంవల్ల హవేలీ ఘనపూర్ మండలంలోని బురుపల్లి సర్జన కూచంపల్లి ఘన్పూర్ మండల కేంద్రం అన్ని గ్రామాలలో తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిసి ముద్దాయి దీన్ని పట్టించుకునే నాధుడే లేదు బుధవారం రోజు అన్ని గ్రామాల ప్రజలు హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుకకు తమ బాధను చెప్పగా పట్టించుకోలేదు చూస్తా పంపిస్తా అనే మాట తప్ప ఆమె ఏమి గ్యారెంటీ హామీ ఇవ్వలేదు ముందుగా ట్రాన్స్పోర్ట్ యజమాని నిర్లక్ష్యం వల్లనే ధాన్యం కొనుగోలు తొందరగా జరుగుతుందని రైతులు వాపోతున్నారు చర్యలు తీసుకోవాలని మరియు అధికారులు పై చర్యలు తీసుకోవాలని ఒక డిఎం ఫోన్ చేసిన ట్రాన్స్పోర్ట్ యజమాని పట్టించుకోలేదని కుచంపల్లి సొసైటీ రైతులు మరియు జర్నలిస్టు ఫోన్ చేసిన నిమ్మకు నేరెత్తుగా వ్యవరిస్తున్న బాలాజీ ట్రాన్స్పోర్ట్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సివిల్ సప్లై డిఎం జగదీష్ కుమార్ కూడా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు అతని వెంటనే ఇక నుండి ట్రాన్స్ఫర్ చేయాలని రైతులు కోరుతున్నారు

# అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

**- తడిసిన ధాన్యానికి మద్దతు ధర వెంటనే ఇవ్వాలి**
**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**చేర్యాల మే 27 (జనంసాక్షి) :** ఏఎంసి మార్కెట్ యార్డుల్లో, ఐకెపి, ప్యాక్స్ మార్కెట్లలో నిల్వ ఉంచిన ధాన్యం, మక్కలు నిన్న కురిసిన అకాల వర్షాల తో పూర్తిగా తడిసిపోయాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలను తాను స్వయంగా సందర్శించినప్పుడు బస్తాల కొరత, ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం, కూలీల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారులకు పలుమార్లు తెలపడం జరిగింది. అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయని ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీసం తార్పాలిన్లు, గోనె సంచులు, రవాణా సౌకర్యాలు వంటి ప్రాథమిక ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కేవలం జనగామ నియోజకవర్గానికే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్నది. నెల రోజులుగా రైతులు ధాన్యపు రాశుల వద్ద కాపలా కాస్తూ ఇబ్బం దులు పడుతున్నారని, ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయ కపోవడం వల్లే వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రైతు కష్టానికి విలువ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజను తేమ శాతంతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయా లని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యం పేరుతో మిల్లర్లు, అధికా రులు కలిసి క్వింటాలుకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తూ రైతు లను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు, హమాలీలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాం. లేనిపక్షంలో రైతన్నకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# తల్లునూర్‌లో అకాల వర్షం - కల్లాల్లో తడిసిన వరి ధాన్యం





**రేవల్లి, మే27 (జనంసాక్షి):** మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన మొక్కజొన్న, వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. చేతికొచ్చిన పంట నీటిపాలవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. గత మూడు రోజులుగా వాతావరణం మబ్బుగా ఉన్నప్పటికీ, వర్షం పడుతుందని ఊహించని రైతులు క్వింటాళ్ల కొద్దీ ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టారు. అర్ధరాత్రి ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి ధాన్యం మొత్తం తడిసి ముద్దయింది.

**ఎకరానికి 25000/- పెట్టుబడి పెట్టాం : రైతు కంపిండ్ల నరసింహా**

ఎకరానికి 25 వేలు పెట్టుబడి పెట్టాం. ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని కొనేవారే లేరు. మిల్లర్లు తేమ శాతం ఎక్కువుందని రేటు తగ్గిస్తారని రైతు తల్పునూర్ గ్రామానికి చెందిన కంపిండ్ల నరసింహ వాపోయాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి 15 వేల నష్టపరిహారం ఇవ్వాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి తడిసిన ధాన్యాలు వెంటనే కొనుగోలు చేసి రైతులకు తగు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# మానవ విశ్వాసానికి దైవ పరీక్షే బక్రీద్



**బక్రీద్ పొట్టేళ్లకు భలే డిమాండ్**

**జిల్లావ్యాప్తంగా ముస్తాబైన ప్రార్థన మందిరాలు**

**నేడు బక్రీద్ పర్వదినం**

*ఇస్లామిక్ ధర్మశాస్త్రం ప్రకారం ముస్లింలకు అత్యంత ప్రధానమైన పండుగలు రెండు ఉన్నాయి. వాటిలో మొదటిది రంజాన్, రెండోది బక్రీద్. ప్రపంచలోని ముస్లింలు పవిత్రమైన బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొంటారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ ఈ పండుగను జరుపుకుంటారు. సమతా మమతలకు స్ఫూర్తినిచ్చే బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొనేందుకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ముస్లింలు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే పట్టణాలు, గ్రామాల్లో బక్రీద్ పండుగ సందడి నెలకొంది. బక్రీద్ ప్రార్థనల కోసం జిల్లాలోని అన్ని ప్రార్ధన మదిరాలు ముస్తాబయ్యాయి.*

సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (జనంసాక్షి)

## త్యాగానికి ప్రతీకగా నిలిచిన పర్వదినం

**రెండు ప్రధాన పండుగలు బక్రీద్ ఒకటి**

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రెండు ప్రధాన పండుగలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) తర్వాత అంతటి ప్రాముఖ్యమైన పండగ ఈదుల్ అజా. దీనినే బక్రీద్ అని కూడా అంటారు. ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించు కుంటూ ముస్లింలు బక్రీద్ను జరుపుకుంటారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం జిల్ హజ్ 10వ రోజున ఈదుల్అజ్ హ పండగను ముస్లింలు జరుపుకుంటారు. దైవాజ్ఞ మేరకు హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి చిహ్నంగా ముస్లింలు బక్రీద్ నాడు ఖుర్బాని ఇస్తారు. స్థోమత ఉన్న ప్రతీ ముస్లిం బక్రీద్ నెలలో ఖుర్బాని ఇవ్వాలని పవిత్ర ఖురాన్ గ్రంథంలో పొందుపరచబడి ఉన్నట్లు మతగురువులు చెబుతున్నారు. ఈ పవిత్ర నెలలోనే ముస్లింల పరమ పవిత్రమైన మక్కా నగరం ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే లక్షలాది మంది హాజీలతో కళకళ లాడుతుంది. అక్కడ అడుగు పెట్టగానే ఇక తమ జీవితం ధన్యమైపోయిందని భావించే ముస్లింలు అనుక్షణం లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్ అను నినాదం పలుకుతూ అల్లాహ్ ఆదేశాలను, ఆయన ప్రవక్త మహమ్మద్ (సఅసం) వారి సంప్రదాయాలను పాటించడంలో లీనమయి పోతారు.





**ఖుర్బాని ఆనవాయితీ**

బక్రీద్ సందర్భంగా ముస్లింలు ఖుర్బానీ ఇవ్వడం అత్యంత పవిత్ర మైందిగా భావిస్తారు. ఒక గొర్రె పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని నిరుపేదలకు పంచిపెడతారు. మిగిలిన భాగాలలో రెండో దాన్ని బంధువులకు, మూడో భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. దీన్నే ఖుర్బాని అంటారు.

**బక్రీద్‌కు పోట్టేళ్ల డిమాండ్**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇస్లాం ఆచారాలకు అనుగుణంగా పండుగ రోజు పొట్టేళ్లను కోసి కుర్బానీ మాంసాన్ని పేదలకు పంచడం ఆనవాయితీ. ఈ ఏడాది పొట్టేళ్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సామాన్య మధ్య తరగతి వర్గాల వారు పొట్టేళ్లను కొనే పరిస్థితి కనిపించడం లేదు. ధరలు అమాంతం పెరిగిపోవడం వల్ల మాంసాన్ని పంచే కార్యక్రమం కష్టంగా మారింది. జిల్లాలో చాలా చోట్ల పొట్టేళ్ల పెంపకం చేపడుతున్నప్పటికీ ధరలు పెరగడంతో వారం వారం జరిగే సంతల వైపు కొందరు పరుగులు పెడుతున్నారు. మాంసం రేట్లు అమాంతంగా పెరగడంతో పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు బక్రీద్ పండుగ భారంగా మారండి.

**ఈద్ నమాజ్‌కు ఏర్పాట్లు**

ఈదుల్ అజ్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా సామూహిక ప్రార్థనల కోసం నగరంలో ఈద్గాలు ముస్తాబయ్యాయి. జిల్లాలోని ముఖ్య పట్టణాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఈనెల 28 గురువారం ఉదయం 7 గంటల నుంచి 9గంటల మధ్య ఈద్ నమాజ్ చేసేందుకు ఆయా కమిటీలు ఏర్పాట్లు చేశాయి. సామూహిక ప్రార్థనలకు ముందు మతగురువులు హజ్రత్ ఇబ్రాహీం జీవిత చరిత్రను వివరిస్తారు. ఈద్ నమాజ్ అనంతరం స్థోమత ఉన్న ముస్లింలు ఖుర్బాని కార్యక్రమం నిర్వహిస్తారు.

### ఇస్లాం నియమాలు ఆచరించాలి : బాబువియా, పెద్ద చెల్మెడ



ఇబ్రహీం అలైహిసలాం తన కొడుకు ఇస్మాయిల్ అలైహీ సలాంను ఖుర్బానీ ఇచ్చేందుకు సిద్ధమై దేవుడి విశ్వాసం చూరగొనడం ఆయన విశ్వాసానికి నిదర్శనం. ఇస్లాంలో ఉన్న ఐదు నియమాలు కచ్చితంగా ప్రతి ఒక్క ఆచరించాలి. పండుగ నాడు ప్రతి ఒక్కరు అల్లాహ్‌ను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలి.

### త్యాగానికి ప్రతీక బక్రీద్ : హాజీ పటేల్, మునిపల్లి



బక్రీద్ చాలా గొప్పపండుగ. పండుగ నియమాలు పాటించాలి. ఖుర్బానీ ఇవ్వడం ముస్లింల ఆనవాయితీ. బక్రీద్ త్యాగానికి ప్రతీక పండుగ నాడు ప్రభుత్వం విధించిన ఆరోగ్య సూత్రాలను, నియమ నిబంధనలు అందరూ పాటించాలి.